ప్రజాశక్తి





మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ

పోలాకి : పోలాకి పోలీస్ స్టేషన్‌ను ఎస్‌పి జి.ఆర్.రాధిక శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో స్టేషన్‌లో పలు ముఖ్యమైన కేసు రికార్డులను పరిశీలించారు. ముఖ్య కూడళ్లలో రోజూ విజిబుల్ తనిఖీ చేసి వాహనాలను తనిఖీలు నిర్వహించి అనధికార వాహనాల, దొంగిలించిన వాహనాలను గుర్తించాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను అనుసరించని వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇది కార్పొరేట్ బడ్జెట్

ప్రతులను దహనం చేసిన వామపక్ష నాయకులు



కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న వామపక్ష నాయకులు

ప్రజాశక్తి- పలాస

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వల్ల కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు లాభం తప్ప రైతులకు, వ్యవసాయ కూలీలకు, కార్మికులకు, రైతాంగానికి ఒరిగేది ఏమీలేదని, ఒక్క మాటలో చెప్పాలంటే రైతు కార్మిక బడ్జెట్ కాదని కార్పొరేట్లు బడ్జెట్ అని వామపక్ష రైతు సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద వామపక్ష, రైతు కార్మిక సంఘాల ఆద్వర్యాన ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా శనివారం నిరసన తెలిపారు. ఈ మేరకు బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు కోనారి మోహనరావు, చాపర వేణుగోపాల్, మద్దిల రామారావు, గోరకల బాలకృష్ణ, బొడ్డు వాసుదేవరావు మాట్లాడుతూ బడ్జెట్ వల్ల పేదలకు ఏమి లాభం లేదన్నారు. కొత్త పథకాలు ఏవి లేవని, ఆదాయ పన్ను శ్లాబ్‌లు యథాతథంగా కొనసాగిస్తూ పాత స్కీమ్‌లనే కొనసాగిస్తున్నారని అన్నారు. రైతులకు పీఎం కిసాన్ సాయం పెంచలేదన్నారు. ఆహారం, ఎరువులు రాయితీల్లో 8 శాతం తగ్గిందని, నిత్యావసర వస్తువులు రేట్లతో పాటు పెట్రోలు, డీజీలు, గ్యాస్ రేట్లు తగ్గే పరిస్థితి లేదన్నారు. విద్య, వైద్య రంగానికి నిధులు కుదించారన్నారు. రాష్ట్రాలకు నిధులు కేటాయింపులో కుదించారన్నారు.

ప్రత్యేక హోదా, విభజన హామీలు సంబంధించి ఒక్క మాటా మాట్లాకపోవడం దారుణమన్నారు. రైతులకు సంబంధించిన ఎరువులు, విత్తనాలు సబ్సిడీలు గురించి గానీ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో గాని కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. వీటిపై బడ్జెట్లో ఒక్క పైసా కేటాయించకపోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో సిహెచ్.రవి, జి.వాసు బొడ్డు విజయ, పిన్నింటి.నాగేశ్వరరావు, కోనారి ఈశ్వరమ్మ, పోతనపల్లి బాలరాజు, రాపాక.మాధవరావు. బర్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిల్ యాక్టుపై కేంద్రం ఒత్తిడి

- అమలుపై ఎవరూ ఆందోళన చెందొద్దు
- న్యాయవాదుల సలహాలు, సూచనలు తీసుకుంటాం
- రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు



రాజగోపాలరావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ప్రసాదరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

ల్యాండ్ టైటిల్ చట్టం అమలు విషయంలో దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి ఉందని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. వంశధార ఎస్ఇ కార్యాలయ ప్రాంగణంలో శనివారం కిర్తీశేసులు బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహం ఆవిష్కరించి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నీతి అయోగ్ సూచించిన మోడల్ ప్రకారం రాష్ట్రానికి ఆ చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. చట్టాన్ని ఆదరాబాదరగా అమలు చేయమని, చట్టంలో కొన్ని మార్పులు చేసిన తర్వాత దానిని అమలు చేస్తామని స్పష్టం చేశారు. చట్టానికి సంబంధించి న్యాయవాదులకు కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని, వారిని తప్పుబట్టడం లేదని పేర్కొన్నారు. న్యాయవాదుల సలహాలు, సూచనలు అన్ని తీసుకుంటామని తెలిపారు. న్యాయవాదుల అభ్యంతరాలు పున్ణపరిశీలించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. న్యాయవాదులు ఆందోళనలు విరమించి కోర్టులు సజావుగా పనిచేసేందురకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని సైతం ఇతర రాష్ట్రాలు పరిశీలిస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో పదిహేడు వేల రెవెన్యూ గ్రామాలకు గాను నాలుగు వేల గ్రామాల్లో సర్వే పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. సర్వే నంబరు ప్రకారం మ్యాప్స్‌తో సహా గుర్తించిన తరువాతే ఈ చట్టం అమలు చేయడం సాధ్యం అవుతుందని చెప్పారు. ఇందుకు సంబంధించి వెబ్‌సైట్ ఒకటి ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. టైటిల్ క్లియర్‌గా ఉంటే ఇన్వెస్టిమెంట్స్ వస్తాయని, లేకపోతే ధనవంతుల చేతిలోకి పేదల ఆస్తులు వెళ్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

వంశధార ప్రాజెక్టు సాధనలో తన వంతు కృషి చేసిన బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహాన్ని కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేయడం సమంజసంగా ఉందన్నారు. ప్రాజెక్టు రూపుదిద్దుకోవడంలో భాగస్వామ్యులైన ఇంజినీర్లు, వివిధ రకాల సాంకేతిక నిపుణులకు ఈ సందర్భంగా అభినందనలు తెలియచేస్తున్నట్టు చెప్పారు. నేరడి బ్యారేజీ నిర్మాణానికి ఒడిశాతో ఉన్న వివాదం పరిష్కారానికి ప్రభుత్వం తరుపు నుంచి కృషి చేసినా పొరుగు రాష్ట్రం మళ్లీ సుప్రీం కోర్టుకు వెళ్లిందన్నారు. దీంతో గొట్టాబ్యారేజీ వద్ద నిల్వ ఉన్న నీటిని హిరమండలంలోని రిజర్వాయరులో నింపి ఏడాది పొడవునా కుడి, ఎడమ కాలువల్లో నీరు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చొరవతో ఆఫ్‌షోర్ రిజర్వాయరు పనులు పున్ణప్రారంభమయ్యాయని చెప్పారు

రాష్ట్రవ్యాప్తంగా 31,65,315 లక్షల మందికి పట్టాలు, 12 లక్షల మందికి ఇళ్లు ఇచ్చామని చెప్పారు. లబ్ధిదారుల నుంచి ఎటువంటి రుసుము తీసుకోకుండానే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సచివాయలంలోని పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శులు కలిసి రిజిస్ట్రేషన్ పత్రాలు పొందాలని సూచించారు. జిల్లాలో పట్టాల రిజిస్ట్రేషన్ కొంత మందకొడిగా ఉందని, లబ్ధిదారులు దీనిని వెంటనే సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. తహశీల్దార్ హత్య కేసులో విశాఖ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడామని, మూడు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు మొదలు పెట్టారని చెప్పారు. దోషులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి తీవ్రంగా శిక్షిస్తామని చెప్పారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు



సమీక్షిస్తున్న డిఆర్ఒ గణపతిరావు

- జిల్లాలో 85 పరీక్షా కేంద్రాలు
- హాజరుకానున్న 45,702 మంది విద్యార్థులు
- నిర్ణీత సమయానికి చేరుకోవాలి
- జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు, ప్రాక్టికల్స్ జరుగనున్న నేపథ్యంలో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వొకేషనల్ ప్రాక్టికల్స్ ఈ నెల 5 నుంచి, ఇంటర్మీడియట్ జనరల్ ప్రాక్టికల్స్ ఈ నెల 11 నుంచి 20 వరకు జరుగుతాయని అన్నారు.. జిల్లాలో 45,702 మంది విద్యార్థులు కానున్నారని తెలిపారు. ఇందులో ఇంటర్మీడియట్ జనరల్ 43,071, ఒకేషనల్ 2631 మంది విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. మొదటి సంవత్సరం 19,937 మంది, రెండో సంవత్సరం 25,765 మంది విద్యార్థులు ఉన్నట్లు వివరించారు. ఇన్విజిలేటర్లు 1600 మంది, సిసి కెమెరాలు 1480 ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 85 పరీక్ష కేంద్రాలు ఉన్నట్లు చెప్పారు. ఇంటర్ పరీక్షలు మార్చి 1 నుంచి 20 వరకు ఉంటాయని అన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరుగుతాయని వెల్లడించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని చెప్పారు. విద్యార్థులకు ఏ విధమైన అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులకు సరిపడ బస్సులు నడపాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలు అధికారులు తమ తమ విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. మెడికల్ సిబ్బంది పరీక్ష కేంద్రాలకు 8 గంటలకే హాజరుకావాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు సెల్‌ఫోన్లు వాడరాదన్నారు. విఠలేశ్వరరావు మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద అదనంగా పోలీసు బందోబస్తు అవసరమైతే తెలియజేయాలన్నారు. ఎస్కార్ట్ అవసరమైనా తెలపాలని చెప్పారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని వివరించారు. డిఇఒ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మా శాఖ నుంచి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఆర్ఐఒ దుర్గారావు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్, పరీక్షల ఏర్పాట్లు, తదితర వాటి గురించి వివరించారు. ఆర్‌టిసి పిఆర్ఒ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం బస్సులు బాగానే ఉన్నాయని, అవసరమైతే మరిన్ని బస్సులు నడుపుతామని స్పష్టంచేశారు. సమావేశంలో జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి కె.ప్రకాశరావు, వైద్య శాఖ నుంచి డాక్టర్ ప్రవీణ్, విద్యుత్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

యాత్రికులకు ఏ ఇబ్బందీ రానివ్వొద్దు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

యాత్రికులకు ఏ ఇబ్బంది రానివ్వకుండా అరసవల్లి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లూ పకడ్బందీగా చేయాలని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు కోరారు. ఈ నెల 16న సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుక ఆహ్వాన పత్రికను శనివారం ఆవిష్కరించారు. తొలుత మంత్రి ధర్మాన ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటా మాదిరిగానే ఉత్సవాల్లో పాల్గొనే యాత్రికులు దేవస్థానం అధికారులు విధించే నియమ, నిబంధనలు తప్పక పాటించాలన్నారు. అప్పుడే వేడుకల్లో తప్పులు జరిగేందుకు ఆస్కారం ఉండదన్నారు. గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వేడుకలు నిర్వహించాలని ఆదేశించారు. దేశ నలు మూలల నుంచి రథసప్తమికి ఇక్కడికి వస్తారని, వారికి ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని సంబంధిత ఆలయ అధికారులకు సూచించారు.



సమీక్షిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

అంకితభావంతో పనిచేయాలి

కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం

అధికారులు అంకిత భావంతో పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ తెలిపారు. కలెక్టరేట్‌లోని ఎస్‌పి జి.ఆర్.రాధిక, జెసి ఎం.నవీన్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తమీమా అన్సారియాలతో కలిసి జిల్లా అధికారులతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల విధులు ఉంటాయన్నారు. ప్రస్తుతం శాఖా పరమైన పనులు ఉంటాయన్నారు. అందరూ చురుగ్గా ఉంటూ పనిచేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని చెప్పారు. శాఖాపరమైన విధులతో పాటు రానున్న ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సంసిద్ధతతో ఉండాలన్నారు. సిబ్బందిని అప్రమత్తతో పనిచేయించాలని, అంతా కలసి ఒక టీంగా పని చేయాలని పేర్కొన్నారు. జెసి నవీన్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నిషాకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, జెడ్‌పి సిఇఒ వెంకటరామన్, డిపిఒ రవికుమార్, ఐసిడిఎస్ పీడీ శాంతిశ్రీ, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, డ్వామా పీడీ చిట్టిరాజు, డిటిసి చంద్రశేఖర్‌రెడ్డి, ఎపిసి జయప్రకాష్, మైన్స్ డిడి సత్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.మీనాక్షి, సిపిఒ లక్ష్మీప్రసన్న, ఆర్అండ్‌బి ఎస్ఇ జాన్ సుధాకర్, అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ ఇఒ హరిసూర్య ప్రకాష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, జిల్లా చేనేత శాఖ అధికారి ధర్మారావు పాల్గొన్నారు.



భౌతికకాయాన్ని దహన సంస్కారాలకు తీసుకెళ్తున్న గ్రామస్తులు (ఇన్‌సెట్‌లో రమణయ్య (ఫైల్)

'రియల్' కారణాలేనా..?

తహశీల్దార్ రమణయ్య హత్యతో ఉలిక్కిపడిన ఉత్తరాంధ్ర

ప్రజాశక్తి- మధురవాడ

విశాఖలోని చినగదిలి మండల తహశీల్దారుగా పనిచేసి ఇటీవలే విజయనగరం జిల్లా బొండపల్లి మండలానికి బదిలీ అయిన సనపల రమణయ్య దారుణ హత్యకు గురవడంతో శ్రీకాకుళం, విశాఖ, విజయనగరం జిల్లాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. తమ భద్రతపై రెవెన్యూ ఉద్యోగులు కలవరపాటుకు గురయ్యారు. రియల్ ఎస్టేట్, భూవివాద అంశాలే రమణయ్య హత్యకు కారణాలుగా తెలుస్తోంది. ఇదే విషయాన్ని విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ మీడియా సమావేశంలో శనివారం మధ్యాహ్నం ప్రస్తావించారు.

రమణయ్య సొంత ఊరు శ్రీకాకుళం జిల్లా నందిగామ మండలం దిమ్మిలాడ గ్రామం. రెండు రోజుల క్రితం విశాఖ నుంచి విజయనగరం జిల్లా బొండపల్లికి బదిలీ అయ్యారు. తొలిరోజు విధులకు హాజరై రాత్రి 8 గంటల సమయంలో ఇంటికి చేరుకున్న ఆయనపై 10 గంటల సమయంలో దాడి జరిగింది. ఇనుపరాడ్డుతో గుర్తు తెలియని వ్యక్తి తలపై కొట్టడంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. అనంతరం ఆరిలోవలోని అపోలో ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం తెల్లవారుజామున మృతిచెందాడు. రమణయ్య కుటుంబీకులను ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు సత్తి నాగేశ్వరరెడ్డి విశాఖలోని కెజిహెచ్ వద్ద పరామర్శించారు. అనంతరం ఉద్యోగులంతా కలిసి కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. రమణయ్య కుటుంబీకులను టిడిపి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, జనసేన నాయకులు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ పరామర్శించారు.

దిమిలాడలో అంత్యక్రియలు

నందిగాం: విశాఖ అపోలో ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం భౌతికకాయం శనివారం సాయంత్రం స్వగ్రామం దిమలాడకు చేరింది. ఒక్కసారిగా గ్రామంలో కన్నీటి రోదనలతో మిన్నంటాయి. అనంతరం విషాదఛాయల నడుమ అంత్యక్రియలు నిర్వహించారు. సనపల శకుంతలమ్మ, కృష్ణరంగా దంపతలకు రెండో సంతానంగా రమణయ్య జన్మించారు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి తమ ఉన్నతిని చాటుకున్నారు. దిమిలాడ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్య అభ్యసించి, నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ విద్య, టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం గ్రూప్-2 పరీక్ష ఫలితాల్లో డిటిగా ఎంపికై తన ఉద్యోగ ప్రస్తానాన్ని ప్రారంభించారు. తొలుత సంతబొమ్మాళి, వజ్రపుకొత్తూరు మండలాల్లో డిటిగా పనిచేశారు. 2018లో సంతబొమ్మాళి, సార్వత్రిక ఎన్నికల అనంతరం 2019లో లావేరు తహశీల్దారుగా విధులు నిర్వహించారు. 2020 సాధారణ బదిలీల్లో విశాఖ మారారు. వచ్చే సార్వత్రి ఎన్నికల దృష్ట్యా విజయనగరం జిల్లా బొండపల్లికి బదిలీ అయ్యారు.

పలువురు పరామర్శ

రమణయ్య కుటుంబాన్ని వైసిపి ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ నందిగాం ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, వైసిపి నాయకులు డోల జగన్, టిడిపి టి.అజయ్‌కుమార్, ఎం.బాలకృష్ణ, రెవెన్యూ జిల్లా అసోసియేషన్ సభ్యులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

దారుణం

తహసిల్దార్ రమణయ్యపై దాడి చేసి హతమార్చడం దారుణమని ఎపి నాన్ గెజిటెడ్, గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహ అధ్యక్షులు చౌదరి పురుషోత్తం నాయుడు, జిల్లా అధ్యక్ష కార్యదర్శి హనుమంతు సాయిరాం, చల్లా శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు. తహశీల్ధార్ హత్య ఘటన ఉద్యోగ వర్గానికి భయభ్రాంతులకు తీవ్ర గురి చేస్తోందని చెప్పారు. ఇటువంటి దురాగతానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

వ్యక్తిగత తోటల పెంపకంపై అవగాహన

నరసన్నపేట: ఉపాధి హామీ సిబ్బంది క్షేత్రస్థాయిలో అంకితభావంతో విధులు నిర్వహించాలని తద్వారా నాణ్యమైన పనులు జరిగి సుస్థిర ఆస్తులు ఏర్పడతాయని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.వి.చిట్టిరాజు ఆకాంక్షించారు. మండలంలోని ఊర్లాం పంచాయతీ పరిధిలోని తోటల పెంపకం, గృహనిర్మాణ పనులు, చెరువులో పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యక్తిగత తోటల పెంపకంపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ప్రత్యేకంగా మునగ చెట్ల పెంపకానికి ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు. అన్ని గ్రామాల్లోనూ ఉపాధి పనులు ప్రారంభించి నిర్దేశిత లక్ష్యాల మేరకు కూలీలకు ఉపాధిని కల్పించాలని ఆదేశించారు. కనీస కూలి కూలీలకు అందేవిధంగా కొలతలపై వారికి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. వంద రోజుల 10 దినాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధను చూపించాలన్నారు. కార్యక్రమంలో ఎపిఒ యుగంధర్, ఇసి అప్పలరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న పీడీ చిట్టిరాజు

మంత్రి ధర్మానను కలిసిన కలెక్టర్ దంపతులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావును నూతన కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, సతీమణి, నగర కార్పొరేషన్ కమిషనర్ తమీమ్ అన్సారియా పెద్దపాడు క్యాంపు కార్యాలయ నివాసంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రికి వారు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో తలపెట్టిన ప్రభుత్వ ప్రధాన ఎజెండా కార్యక్రమాల గురించి వారి మధ్య కొద్దిసేపు చర్చ జరిగింది.



మంత్రితో మాట్లాడుతున్న కలెక్టర్ దంపతులు

వ్యూహాల్లోనే మల్లగుల్లాలు



సాధారణంగా నిర్దిష్ట రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా వ్యూహం రూపొందించుకోవడం, దానికి అనుగుణంగా ఎత్తుగడలు వేయడం రాజకీయాల్లో సర్వసాధారణం. కానీ, నేటి అస్థిత్వ రాజకీయాల్లో కార్పొరేట్ సంస్థల నీడలో నడుస్తున్న పార్టీలు వ్యూహాల రూపకల్పనలో మల్లగుల్లాలు పడుతుండడం చూస్తున్నాం. ఇక ఎత్తుగడలు క్షణం క్షణం చిత్తములే అన్న చందంగా మారిపోయాయి జిల్లా రాజకీయాలు అందుకు అద్దంపడుతున్నాయి. ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికలోనూ తడబాటు ఎడబాటు పడుతున్నాయి. అధిక పార్టీ ఒంటరిగా వెళ్తున్నామని పదే పదే ప్రకటిస్తుండగా, ప్రధాన ప్రతిపక్షం, జనసేన పార్టీలు ఇతర పార్టీల కలయిక కోసం ఎదురు చూస్తున్న పరిస్థితి చూస్తున్నాం. అభ్యర్థుల ఎంపికలో ఎదురైన తిరుగుబాట్లు, అసంతృప్తులు, అలకలను ఏ రూపంలో ఎదుర్కోవాల న్నదానిపైన మల్లగుల్లాలు పడుతుండడం వల్లనే ఖరారు చేయడంలో జాప్యం జరుగుతున్నట్టు ఇప్పటి వరకు జరిగిన పరిణామాలు అద్దంపడుతున్నాయి. అధికార పార్టీ ఇచ్ఛాపురం అభ్యర్థిని ప్రకటించిన వెంటనే అలకలు ప్రారంభమయ్యాయి. స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి తీవ్ర అసంతృప్తిలో ఉండి జరుగుతున్న పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నట్టు తెలుస్తోంది. సామాజిక తరగతిలో ఒకరిద్దరు నాయకులు అదేబాటలో ఉన్నట్లు సమాచారం. ఇటీవల భీమిలిలో జరిగిన ఉత్తరాంధ్ర ఎన్నికల ప్రచార సభకు ప్రజలను తరలించేందుకు అభ్యర్థి సారథ్యంలో కంచిలిలో సన్నాహక సభ నిర్వహించడం చూశాం. ఆ సభలో అభ్యర్థి విజయ భర్త పిరియా సాయిరాజ్ ఇప్పటి వరకు ఏమైనా తప్పులు నానుంచి ఎదురైతే క్షమించండి, నన్ను ఈ సారి ఆదరించాలని కార్యకర్తలకు కోరడం చూశాం. ఆయన భార్యపై అసంతృప్తి లేకున్నా సాయిరాజ్‌పై మాత్రం తీవ్ర అసంతృప్తలో కార్యకర్తలు, నేతలు ఉన్నారని తెలిసింది. కనీసం ఫోన్ చేసినా స్పందించరనే అపవాదు ఆయనపై ఉంది. అలకపూనిన వారిని బుజ్జగించే ప్రయత్నాలు ఇప్పటి వరకు జరగలేదని తెలిసింది. ముఖ్య నేతల ముందు పంచాయితీ పెట్టడానికి సిద్ధమవుతున్నట్టు తెలిసింది. అదే సమయంలో ప్రత్యర్థి టిడిపి అభ్యర్థి, ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉన్నారని తెలిసింది. పలాస నియోజకవర్గంలో అధికార పార్టీ గ్రూపు రాజకీయాలు సమసిపోవాల్సిన తరుణంలో బలపడుతూ వస్తున్నాయి. మంత్రి తమ రాజకీయంగా తమను దెబ్బతీశారని, అందుకు రిటన్ గిఫ్ట్ ఇస్తామని, మంత్రిని ఓడించడమే తమ లక్ష్యమని అసమ్మతి రాగం, ఆలాపన చేస్తున్నది. ఈ అసమ్మతి గానం మంత్రిని ఓడించడమే తమ లక్ష్యమని గతంలోనే ప్రకటించడం చూశాం. మార్చాలన్న నినాదం వారి నుంచి వినిపిస్తుంది. గౌతు శిరీషకు టిడిపి అభ్యర్థిగా ప్రకటిస్తారని, గెలుపుకోసం శాయశక్తులా ఒడ్డాలని తండ్రీకూతుళ్లు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. అయితే పలాస వైపు జనసేన దృష్టిసారించే అవకాశం ఉందని ప్రచారం ఉంది. ఆ ప్రచారం ఆచరణలోకి వస్తే అందుకు జనసేన ప్రయత్నాలు చేస్తే డాక్టర్ దానేటి శ్రీధర్ ఉన్నారు. ఆయన ఇటీవల మీడియాకు ఒక ఇంటర్వ్యూ ఇచ్చారు. వైసిపి ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను పార్టీ ప్రకటించిన తరువాత ఆయన మనసులో మాటను చెప్పారు. గత ఎన్నికల సమయలో దువ్వాడ శ్రీనివాస్‌కు ఎంపీ టిక్కెట్ ఇస్తాం, 2024లో జరిగే ఎన్నికల్లో నాకు పార్లమెంట్ టిక్కెట్ ఇస్తానని అధినేత జగన్ ఆనాడు హామీనిచ్చారని శ్రీధర్ వెల్లడించారు. తనకు రాజకీయాలు చేయాలన్న తపన ఉందని, గ్లాస్ గాని, సైకిల్ గాని ఎవరు పిలిచినా వెళ్లడానికి ఇసద్ధంగా ఉన్నానని ప్రకటించడం విశేషం. జగన్‌తో కలవాలని జిల్లాలో ముగ్గురు నేతలకు చెప్పానని, కానీ ఎవరూ ఈ ఐదేళ్లలో ఆ ప్రయత్నం చేయలేదని వెల్లడించారు. శివాజీ గతంలో ఇచ్ఛాపురంపై దృష్టిసారించారని, ఇప్పుడు సిటింగ్ ఎమ్మెల్యే ఉన్నందున అటువైపు దృష్టిసారించే అవకాశాలు తగ్గిపోయాయి. టెక్కలి నియోజకవర్గంలో మారో విషమ పరిస్థితిని వైసిపి అమలు చేసింది. గత ఎన్నికల్లో ఓడిన ఎంపీ అభ్యర్థికి, ఎమ్మెల్యే అభ్యర్థికి యథాతథంగా టిక్కెట్లు ఇస్తే బాగుండేదని సీనియర్లు చెప్పే పరిస్థితి వచ్చింది. ఐప్యాక్ సర్వే గురించి అంత ప్రచారం చేసుకున్నా పార్లమెంట్ అభ్యర్థి ఎంపిక విషయంలో దాసి డొల్లతనం బయటపడిందని ఓ సమావేశంలో వ్యాఖ్యానించడం చూశాం. ఎమ్మెల్యే అభ్యర్థులతో ముడిపడి ఉన్నందున ఒక్కమాటైనా తమకు అధిష్టానం చెప్పకపోవడం విచిత్రంగా ఉందని, అందువల్ల ఎంపీ అభ్యర్థి మార్చే అవకాశం లేకపోలేదని పోటీలో దిగనున్న ఆ నేత చెప్పడం విశేషం. ఎచ్చెర్ల నియోజకరవ్గంలో అధికార పార్టీ అభ్యర్థిగా కొత్త అభ్యర్థికి టిక్కెట్ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. టిక్కెట్ ఆశించిన చిన్న శ్రీను విజయనగరం పార్లమెంట్ బరిలో దిగుతారని, ప్రస్తుతం ఎంపీ ఎచ్చెర్ల అభ్యర్థిగా బరిలో నిలుస్తారన్న ప్రచారం వైసిపి వర్గాల్లో ఉంది. ఎచ్చెర్ల నియోజకవర్గంలో అసమ్మతిలో తరతమతేడాల్లో ఉన్నా... అభ్యర్థుల మార్పు దాదాపు ఉండకపోవచ్చునన్న ప్రచారం ఆ పార్టీలో ఉంది.

టిడిపి పరిస్థితి విచిత్రంగా ఉంది. అధినేత చంద్రబాబు గొంతును రికార్డు చేసి సర్వేను చేపడుతుంది. ముందుగా పార్టీ సీనియనర్లతో చంద్రబాబు మాట్లాడనున్నారని చెపుతారు. ఆ తరువాత చంద్రబాబు గొంతుతో ఫోన్ వస్తుంది. శ్రీకాకుళం నియోజకవర్గంలో గొండు శంకర్ అభ్యర్థిగా బాగుంటుందా? లేక గుండ లక్ష్మీదేవి అభ్యర్థిగా బాగుంటుందా? అన్నది ఒకటి రెండు నొక్కండని చెబుతున్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో ఎవరిని సూచించినా ఆ విషయం గోజప్యంగా ఉంటుందని ముక్తాయింపునివ్వడం విశేషం. టిడిపికి పాతపట్నం, ఎచ్చెర్లలో అసమ్మతి రాగం అనునిత్యం వెంటాడుతుంది. అభ్యర్థుల ఎంపిక తరువాత మరో ఒకటి రెండు నియోజకవర్గాల్లో అసంతృప్తి రాగం మొదలవుతుంది. అది తారాస్థాయికి చేరకుండా ఎలా చూస్తారన్నది చూడాల్సి ఉంది. అసమ్మతి నేతలను తమ వైపు తిప్పుకునేందుకు ప్రత్యర్థుగా వస్తున్న వారు ఇప్పటి నుంచే బేరసారాలు చూస్తున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. వైసిపి ఎంపీ అభ్యర్థి ప్రకటన తరువాత డాక్టర్ శ్రీధర్ తన మనసులోని మాటను బట్టి చూస్తే వైసిపి నుంచి బయటకు వచ్చేశారు. అందులో నాకు పార్టీ సభ్యత్వం లేదని చెప్పడం విశేషం. శ్రీకాకుళంలో మరో డాక్టర్ పైడి మహేశ్వరరావు వైసిపిపై అసంతృప్తి ఉందా? అన్నది ఇంకా లేదు. ఈ కాలంలో ముఖ్య నేతను నమ్ముకుని నామినేటెడ్ పదవి కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిసింది. ఇలా అసంతృప్తులు అన్ని నియోజకరవర్గాల్లోనూ తరతమ తేడాల్లో ఉన్నాయి. అందువల్ల అభ్యర్థుల ప్రకటన తరువాత మరిన్ని ఆరు పార్టీల్లోనూ బటయపడే అవకాశం ఉంది. అందువల్ల వ్యూహాల రూపకల్పనలో మల్లగుల్లాలు పడడం మరో నెల రోజుల్లో ముగింపు కానుంది.

- సత్తారు భాస్కరరావు



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

ప్రజాశక్తి- లావేరు

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని తామాడలో రూ.40 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలు బాగుండాలన్నా, అక్కచెల్లెమ్మల సాధికారత కొనసాగాలన్నా, రానున్న సార్వత్రిక ఎన్నికల్లోనూ సిఎం జగనే మళ్లీ సిఎం కావాలన్నారు. గతంలో చంద్రబాబు జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి, వారి కార్యకర్తలకే సంక్షేమ పథకాలు ఇచ్చారన్నారు. ప్రస్తుతం వైసిపి హయాంలో అర్హులైన వారందరికీ పార్టీలకు అతీతంగా పథకాలు అందుతున్నాయన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ స్వర్గీయ పాలిశెట్టి సూర్య రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి మీసాల సీతం నాయుడు, వైసిపి మండల అధ్యక్షుడు దన్నాన రాజనాయుడు, మండల కన్వీనర్ మీసాల శ్రీనువాసరావు, మండల నాయకులు బూరాడ చిన్నారావు, గొర్లె అప్పలనాయుడు, బొంతు సూర్యనారాయణ, ఎంపిటిసి నారాయణరావు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో మంత్రి అప్పలరాజు

భోజనాలకు పిలిచి కండువాలు కప్పారు

ప్రజాశక్తి- పలాస

భోజనాలు పెడతామని పిలిచి టిడిపి కండువాలను కప్పేస్థాయికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష దిగజారిపోయారని రాష్ట్ర పశుసంవర్థక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస ప్రగతి భవన్‌లో శనివారం మందస మండలం చీపి పంచాయతీ పరిధిలో ఉన్న గిరిజనులు తాము వైసిపిలో కొనసాగుతున్నామని స్పష్టం చేశారు. అనంతరం గిరిజనులకు వైసిపి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేసిన అభివృద్ధికి మేము జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి డొక్కరి దానయ్య, మండల పార్టీ అధ్యక్షులు అగ్గున్న సూర్యారావు, జెసిఎస్ కన్వీనర్ చింతాడ గణపతి, సర్పంచ్ ప్రతినిధి సవర రాము, సవర చిరంజీవులు, సవర కామేష్, కూర్మారావు, కర్రి గోపాల్, నిరాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి రజని

తూతూమంత్రంగా మండల సమావేశం

ప్రజాశక్తి- రణస్థలం

ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఈ సమావేశంలో గ్రామాల్లోని సమస్యలు, అభివృద్ధిపై చర్చించేందుకు అవకాశమున్నా తూతూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పిన్నింటి రజని అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గైర్హాజరయ్యారు. పలుశాఖల అధికారులు సైతం గైర్హాజరయ్యారు. పలుశాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సభ్యులు ఎవరూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకు రాలేదు. దీంతో సమావేశం గంటన్నరలో ముగిసింది. ఈ సందర్భంగా ఎంపిపి రజని, జెడ్‌పిటిసి టొంపల సీతారాం, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్ మాట్లాడుతూ ఇకపై జరిగే మండల సమావేశాలకు ఖచ్చితంగా శాఖలకు చెందిన అధికారులు మాత్రమే హాజరు కావాలని అసిస్టెంట్‌లు వస్తే సమావేశానికి అనుమతించమని స్పష్టం చేశారు. అలాగే మండల సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మాత్రమే హాజరు కావాలని, ప్రతినిధులు వస్తే అనుమతించమన్నారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మండల వ్యాప్తంగా నీటి ఎద్దడిని అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ తయారు చేయాలని గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఆర్.వి.రమణ, ఎఒ ధనుంజయరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజీతో కేసులు పరిష్కరించుకోవాలి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి



ప్రసన్నలత, జడ్జి

రాజీమార్గం ద్వారానే కక్షిదారులు తమ కేసులు పరిష్కరించుకోవాలని మండల న్యాయసేవాసంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్. ప్రసన్నలత అన్నారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో శనివారం న్యాయవాదులు, పోలీస్ అధికారులు, బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మార్చి 9న కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించటం జరుగుతుందని, వీటిలో అన్ని రకాల సివిల్ కేసులు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, మనోవర్తి కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరిస్తామన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం కార్యదర్శి వెలమల అప్పలనాయుడు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.హరిప్రియ, న్యాయవాదులు పల్లి వాసుదేవరావు, వాన నేతాజీరావు, ఎండ వెంకటరావు పాల్గొన్నారు.

టెక్కలి: టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఈ నెల 9న జాతీయ లోక్ అధాలత్ నిర్వహించనున్నట్టు సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అదాలత్‌లో అన్ని రకాల కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

శ్రీకాకుళం: రహదారులపై వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సిఐ అవతారం సూచించారు. నగరంలోని మిల్ కూడలి వద్ద ఎస్‌పి ఆదేశాల మేరకు శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్‌లో అవగాహన కల్పించేందుకు, నిబంధన పాటించిన వారిపై చర్యలు తీసుకునేందుకు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. లైసెన్సులు లేని వారిని గుర్తించామని, సెల్ఫోన్ డ్రైవింగ్‌లో ట్రిబుల్ రైడింగ్‌లతో వాహనం నడపరాదన్నారు. ట్రాఫిక్ నిబంధన పాటించకపోతే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని, ముఖ్యంగా యువత ఓవర్ స్పీడ్ తగ్గించాలని, పరిమిత స్పీడ్‌లో వాహనాలు నడపాలని సూచించారు. హెల్మెట్ వాడకం తప్పకుండా వాడాలన్నారు. ఎస్ఐ హరికృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఫోన్‌లో ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న సిఐ అవతారం

మహిళా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి- పోలాకి

మంచి చేసిన వారిని, మేలు చేసిన వారిని మళ్ళీ గెలిపించాలని వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శనివారం మండలం గుప్పెడుపేటలో ఆసరా 4వ విడత కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ స్వర్ణయుగం నడుస్తుందన్నారు. ఎన్నికల వేల పార్టీలన్నీ గుంపులుగా జతకడుతున్నాయని, మహిళలే జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలన్నారు. సంక్షేమ పథకాలు సక్రమంగా కొనసాగించాలంటే మళ్లీ జగనన్నను గెలిపించుకోవాలన్నారు. ఎన్నికల ముందు టిడిపి నాయకులు హడావుడి చేసి మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తుంటారని వారి మాటలు ప్రజలెవరు నమ్మవద్దన్నారు. ఈ సందర్భంగా ఆసరా లబ్ధిదారులకు నమూనా చెక్కును పంపిణీ చేశారు. అనంతరం సిఎం



పోలాకి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ జోనల్ ఇన్‌ఛార్జి, జెడ్‌పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ముద్దాడ దమయంతి, ఎఎంసి చైర్మన్ దుంపల భాస్కరరావు, వైస్ ఎంపిపిలు అప్పారావు, తాతారావు, మండల పార్టీ అధ్యక్షులు కణితి కృష్ణారావు, జెసిఎస్ కన్వీనర్ కణితి సత్తిబాబు, ఆర్.త్రినాథరావు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : టెక్కలి జూనియర్ కళాశాల మైదానంలో శనివారం ఆసరా 4వ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడి తిలక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు కాయల వెంకటరెడ్డి, నందిగాం ఎంపిపి నడుపూరి శ్రీరామ్మూర్తి, జెడ్‌పిటిసి పాల వసంతరెడ్డి, చింతాడ గణపతిరావు, సర్పంచ్‌లు సుజాత, పోలాకి లక్ష్మీ, వైస్ ఎంపిపిలు పేడాడ రమేష్, మన్నెల కిషోర్, ఎంపిటిసిలు పార్వతి, పీత హేమలత, శ్రీధర్ రెడ్డి, నాగళ్ల శంకరరావు, తమ్మన్నగారి కిరణ్, శిగిలిపల్లి మోహనరావు, బమ్మిడి తులసిరావు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం : స్పీకర్

ప్రజాశక్తి- పొందూరు

రాష్ట్రంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యతను అందించి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందజేస్తూ పారదర్శికమైన పాలనను అందిస్తున్నాం ని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలం తోలాపిలో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలు సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువెళ్లగా వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు, ఎంపిపి ప్రతినిధి నాగేశ్వరరావు, సర్పంచ్ పప్పల చిన్నమ్మాయమ్మ, సర్పంచ్ ప్రతినిది పప్పల రాధాకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

కవిటి: రాష్ట్ర వ్యాప్తంగా గడప గడపకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డిదని జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్ కొనియాడారు. మండలం పెద్ద మెలియా పుట్టుగ, బల్ల ఎర్రగోవిందపుట్టుగ, పెద్ద యర్ర గోవిందపుట్టుగ, చిన్న ఎర్రగోవిందపుట్టుగ, పొడియాపుట్టుగ, డొంకపుట్టుగ గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు, నాయకులు పూడి నీలాచలం, పాండవ శేఖర్, ఎన్ని అశోక్, అలిగి ధర్మారావు, మానెక్ శంకర్, రవి ప్రధాన్, బి మురళీ, దీనబందు పాల్గొన్నారు.



పొందూరు : సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న స్పీకర్ సీతారాం



పలాస : మాట్లాడుతున్న గౌతు శిరీష

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి- పలాస

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. మందస మండలం పిడి మందస, మధ్య దేవుపురం, నర్సింగిపురం, సొండిపూడి, పితాతొలి గ్రామాల్లో శనివారం పల్లెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ పోస్టర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భావన దుర్యోధన, జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు, తమిరి భాస్కరరావు, డొంకురు తిరుపతి, రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య, ముడుముంచి నవీన్ కుమార్, సవర లఖియా, సవర చంద్రశేఖర్, సవర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: వైసిపి హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అధోగతి పాలైందని టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి పుచ్చ ఈశ్వరరావు అన్నారు. కంబాల రాయుడు పేట, ఉద్దానం రామకృష్ణా పురం పంచాయతీల్లో నిర్వహించిన పల్లెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పర్యటించి రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని టిడిపి నాయలకు పిలుపునిచ్చారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ, కంబాల దనేసు, తులే అప్పాజీ, చింత నారాయణ, ఆకుల పాపారావు, అఖిల్, మడనాల జోగారావు, మురిపింటి పాపారావు, రామారావు పాల్గొన్నారు.

అలకపాన్పులో మున్సిపల్ చైర్‌పర్సన్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో వైసిపి టిక్కెట్ రేసులో ఉన్న రాజ్యలక్ష్మిని తప్పించి అనూహ్యంగా పిరియా విజయ పేరు అధిష్టానం ప్రకటించడంతో మనస్తాపం చెందిన పిలకా రాజ్యలక్ష్మి గతకొద్దీ రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. కేవలం మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి హాజరైన రాజ్యలక్ష్మి ఆసరా కార్యక్రమానికి హాజరు కాలేదు. వైసిపి టిక్కెట్ రాజ్యలక్ష్మికి దాదాపు ఖరారవుతుంది, ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది అనుకున్న సమయంలో ఒక్కసారిగా పిరియా విజయ పేరు అధిష్టానం ప్రకటించడంతో పార్టీ వర్గాలు షాక్‌కు గురయ్యారు. కేవలం తప్పుడు సంతకాలతో చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి భర్త సంతోష్‌పై అధిష్టానంకు ఫిర్యాదు చేశారన్న విషయం తెలుసుకున్న రాజ్యలక్ష్మి దంపతులు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. టిక్కెట్ దక్కించుకోవడానికి తప్పుడు ఫిర్యాదులు చేయడంపై పార్టీ పెద్దల దగ్గర తేల్చుకున్న తరువాత కానీ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేది లేదని తన అనుచర వర్గంతో స్పష్టం చేసినట్లు సమాచారం. ఇప్పటివరకు బుజ్జగింపునకు ఎవరు రాకపోవడంతో దూరంగా ఉంటూ వస్తున్నారు. పార్టీ మారతారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నా పట్టించుకోలేదు. మారాల్సిన అవసరం తమకు లేదని జగన్మోహన్‌రెడ్డితో ఉంటామని స్పష్టం చేస్తున్నారు. అలక వీడి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేలా పార్టీ పెద్దలు చొరవ చూపాల్సిన అవసరం ఉందని పార్టీ క్యాడర్ కోరుతుంది.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ఓటమి భయంతోనే తిలక్‌పై ఆరోపణలు

కోటబొమ్మాళి: వైసిపి శ్రీకాకుళం పార్లమెంట్ ఇన్‌ఛార్జిగా పేరాడ తిలక్‌కు సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రకటించటంతో తన అన్న కుమారుడు రామ్మోహన్‌నాయుడు ఓడిపోతాడనే భయంతో ఏమి మాట్లాడాలో తెలియక టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తిలక్‌పై అరోపణలు చేస్తున్నారని, మా నాయకుడును తక్కువ చేసి మాట్లాడితే ఊరికొనేది లేదని పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైస్ ఎంపిపి బోయిన నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, మండల విప్ బొడ్డు అప్పన్నలు ధ్వజమెత్తారు. శనివారం పిఎసిఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మీ అన్న స్వర్గీయ ఎర్రన్నాయుడు ఎంపీగా గెలిచి ఢిల్లీకి వెళ్ళినప్పుడు ఆయనకి హిందీ రాదని, అలాగే ప్రస్తుత ఎంపీ రామ్మోహన్‌నాయుడు ఎంపీ స్థానానికి మొదటి సారి పోటీ చేసినప్పటికీ జిల్లాలో ఎన్ని గ్రామాలున్నాయో కూడా తెలియదని, ఈ విషయం అచ్చెన్నాయుడు గుర్తుచేసు కోవాలన్నారు. జిల్లా సమస్యలపై ఢిల్లీలో పోరాడగల నాయకుడని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి తిలక్‌ను ఎంపీగా కేటాయించారన్నారు. ఈ నాలుగు సంవత్సరాలు ప్రజలు ఎలా ఉన్నారో, ఏమైపోయారో అచ్చెన్నాయుడుకు తెలియదని, ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో పర్యటిస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో అచ్చెన్నాయుడుపై దువ్వాడ శ్రీనివాస్, రామ్మోహన్ నాయుడుపై తిలక్ గెలవటం ఖాయమని వీరు జోస్యం చెప్పారు. సమావేశంలో మండల సచివాలయ కన్వీనర్ నాగభూషనరావు, సర్పంచ్‌లు వెంకటరమణ, జనార్ధనరావు పాల్గొన్నారు.

తహశీల్దార్ బాధ్యతల స్వీకరణ

కవిటి: మండల తహశీల్దార్‌గా మర్రి లక్ష్మి శనివారం బాధ్యతలు చేపట్టారు. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి తహశీల్దార్‌గా పనిచేసిన లక్ష్మిని కవిటి తహశీల్దార్‌గా నియమించారు. ఈ సందర్భంగా డిటి రామచంద్రరావు, ఆర్‌ఐ రమణమూర్తి, విఆర్‌ఒలు, కార్యాలయ సిబ్బంది తహశీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందించారు.

ఆర్థికసాయం

మెళియాపుట్టి: మండలంలో మామిడిగుడ్డి గ్రామానికి చెందిన జమ్మన్న పాతపట్నం మండల కేంద్రంలో ప్రైమ్ 5 ఛానల్ వీడియో పాత్రికేయునిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు పాతపట్నం పాత్రికేయులు జమ్మన్న కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. అలాగే రూ.15 వేలు ఆర్థికసాయాన్ని కుటుంబసభ్యులకు అందించారు. భవిష్యత్‌లో ఎటువంటి సహాయం కావాలన్నా అందిస్తామన్నారు.



కవిటి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

ప్రజాశక్తి- కవిటి

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నిరుద్యోగులను ఊరడించేందుకు ప్రభుత్వం మెగా డిఎస్‌సి అంటూ చెబుతుంటే హాస్యాస్పదంగా ఉందని, అది దగా డిఎస్‌సి అని ఎమ్మెల్యే అశోక్ మండిపడ్డారు. శనివారం రామయ్యపుట్టుగలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 5892 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 6100 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇస్తామనడం నిరుద్యోగులను వంచించడమేనన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగుల ఓట్లు దండుకొని ఇప్పుడు వారిని నడిరోడ్డులో నిలబెట్టారని ఆరోపించారు. ఇచ్చాపురం నియోజకవర్గంలో

దగా డిఎస్‌సి

యువత, నిరుగ్యోగులకు ప్రభుత్వం వెలగబెట్టింది ఏమీ లేదన్నారు. యువత, నిరుద్యోగుల ఆశలు ప్రభుత్వం గండి కొట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలు అసంతృప్తిలో ఉన్నాయని, రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రకటించింది మెగా డిఎస్‌సి కాదని, దగా డిఎస్‌సి అని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపిపిలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి అన్నారు. టిడిపి కార్యాలయంలో విలేకర్లుతో మాట్లాడారు. డిఎస్‌సి పేరుతో ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని జగన్‌రెడ్డి కొత్త డ్రామకు తెరతీశారన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి నంబాళ్ళ శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కర్రి అప్పారావు, గొండు లక్ష్మణరావు, సాసుమంతు అనందరావు, కోరాడ గోవిందరావు, హనుమంతు అప్పాలరాజు, ముత్తురాజు, పూజారి శైలజ, బాడాన రమణమ్మ, దేవాది సింహాద్రమ్మ, బెండి అన్నపూర్ణ పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

ప్రజాశక్తి- మెళియాపుట్టి

విశాఖపట్నంలో తహశీల్దార్ హత్య జరగడంతో అందుకు నిరసనగా మెళియాపుట్టి తహశీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి శనివారం నిరసన చేపట్టారు. హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ టి.శంకరరావు, ఆర్‌ఐ వైకుంఠరావు, సీనియర్ అసిస్టెంట్ కృష్ణారావు, రెవిన్యూ సిబ్బంది, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

పలాస: విశాఖపట్నంలో నందిగాం మండలానికి చెందిన తహశీల్దార్ సనపల రమణయ్య హత్య అత్యంత బాధాకరమని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అధికారులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. టిడిపి ప్రభుత్వంలో ప్రతి చిన్న విషయాన్ని ప్రశ్నించిన మేధావులు ఇప్పుడు ఎందుకు ప్రశ్నించలేక పోతురన్నారు. తోటి ఉద్యోగి హత్యకు గురైతే రెవిన్యూ ఉద్యోగులు నోరు విప్పకపోవడం బాధ కలిగించిందన్నారు. తిత్లీ తుఫాన్ సమయంలో వజ్రపుకొత్తూరులో రమణయ్య నిజాయితీగా ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు. రమణయ్య కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, నిందితులకు శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆమదాలవలస : విశాఖ జిల్లా చినగదిలి రూరల్ తహశీల్దార్ సనపల రమణయ్య హత్య దారుణమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీ రావు తెలిపారు. రమణయ్య హత్యకు కారకులైన వారిని తక్షణమే అరెస్టు చేసి ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రమణయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రమణయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.



మెళియాపుట్టి : నిరసన తెలుపుతున్న రెవెన్యూ సిబ్బంది



దీక్షల్లో పాల్గొన్న వారికి మద్ధతు తెలుపుతున్న ఎమ్మెల్సీ రామారావు

కొనసాగుతున్న దీక్షలు

కవిటి: తమజాతి గుర్తింపు, తమ బిడ్డల భవిష్యత్ కోసం బెంతు ఒరియాలు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 38వ రోజుకి చేరుకున్నాయి. అందులో భాగంగా శనివారం దీక్షా శిబిరానికి చేరుకున్న ఎమ్మెల్సీ రామారావు బెంతు ఒరియాలకు తన మద్దతు ప్రకటించారు. అలాగే శనివారం దీక్షలో పాల్గొన్న రాజపురం గ్రామానికి చెందిన మహిళలు, యువకులు మాట్లాడుతూ తమజాతికి గుర్తింపు లభించే వరకూ, తమ బిడ్డల భవిష్యత్‌కు భరోసా దక్కేవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు పూడి లక్ష్మణరావు, పూడి నీలాచలం, ఇప్పిలి కృష్ణారావు, రవి ప్రధాన్ పాల్గొన్నారు.

సిఎం సమావేశానికి
పరీక్ష వాయిదా వేయడం అన్యాయం

పొందూరు: సిఎం సమావేశం కోసం ఇంటర్మీడియట్ పరీక్షలు వాయిదా వేయడం దారుణమని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చిత్తిరి రాజు ఒక ప్రకటనలో విమర్శించారు. సిఎం జగన్ సభ కోసం ఏకంగా ఇంటర్మీడియట్ పరీక్షను ప్రభుత్వం వాయిదా వేసిందని, ఈ విషయాన్ని ఇంటర్ విద్యా మండలి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ సుబ్బారావు ప్రకటించారన్నారు. ఈనెల 3న పర్యావరణ విద్య పరీక్ష జరగాల్సి ఉందని, అదే రోజు ఏలూరు జిల్లా దెందులూరులో జగన్ ఎన్నికల సభ నిర్వహిస్తున్నారని, ఈ సభకు జనాలను తరలించేందుకు బస్సులు కావాలనే ఉద్దేశంతో పరీక్షను ఈ నెల 23కు వాయిదా వేసి కళాశాలలకు సెలవు ఇచ్చారన్నారు. రాజకీయ అవసరాల కోసం విద్యార్థుల భవిష్యత్‌తో ప్రభుత్వం ఆట్లాడుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు.

ఎస్ఐగా స్వామినాయుడు

లావేరు : లావేరు ఎస్ఐగా సిహెచ్ స్వామినాయుడు శనివారం బాధ్యతలు చేపట్టారు. గార పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పని చేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన కోటేశ్వరరావుకు శ్రీకాకుళం స్పెషల్‌బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు.

'వ్యాపారులకు స్వేచ్ఛనిచ్చాం'

పలాస: తాను మంత్రిగా పదవి చేపట్టి అభివృద్ధితో పాటు వ్యాపారులకు స్వేచ్ఛనిచ్చామని పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. కాశీబుగ్గలో కాటమ్మతల్లి క్యాజూ అసోసియేషన్ శనివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌతు కుటుంబానికి ట్యాక్సులు కట్టలేక ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం కాశీబుగ్గ వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా హాయిగా వ్యాపారాలు చేస్తున్నారని అన్నారు. కెటి రోడ్డు విస్తీర్ణానికి జంట పట్టణంలో ఉన్న వ్యాపారస్తులు సహకరించారని వారికి ఎప్పుడూ రుణపడి ఉంటానని చెప్పారు. పలాసలో కిడ్నీ ఆస్పత్రి పూర్తి చేసి ప్రారంభించామన్నారు. డిగ్రీ కళాశాల మంజూరు చేయడమే కాకుండా తరగతులను నిర్మిస్తున్నామని అన్నారు. రైల్వే వంతెన పనులు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ బోర బుజ్జి, పట్టణ అధ్యక్షులు సింహాచలం, వాణిజ్య విభాగం అధ్యక్షులు బెల్లాల శ్రీనివాసరావు, విప్ శంకర్ పాండ, ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మళ్లా రవికుమార్, జెసిఎస్ కన్వీనర్ బల్లా శ్రీనివాసరావు, స్పోక్స్ పర్సన్ శిష్టు గోపి, మందస మండలం పార్టీ అధ్యక్షులు అగ్గున్న సూర్యారావు పాల్గొన్నారు.

యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి- ఆమదాలవలస

పురపాలక సంఘ పరిధిలో మెత్తటి వలసలో మద్యం మత్తులో చీలు రాబిడ్ సన్ (37) అనే యువకుడు మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. పోలీసుల అందించిన వివరాల ప్రకారం విశాఖపట్నం జిల్లా పెందుర్తి ప్రాంతానికి చెందిన రాబిడ్ సన్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓ వివాహ కార్యక్రమానికి మున్సిపాలిటీలో మెట్టక్కివలసలోని గాంధీనగర్‌కు శుక్రవారం వచ్చాడు. మధ్యాహ్న సమయంలో యువకుడు అతిగా మద్యం సేవించి మార్కెట్లోని ఓ వరండాలో ఉన్న విషయాన్ని కుటుంబసభ్యులు గ్రహించి ఇంటికి తీసుకెళ్లి వివాహం వద్ద కాకుండా విశాఖపట్నం నుంచి వారు వచ్చే బస్సులో సీటుపై పడుకోబెట్టి పక్కకు పడిపోకుండా ఓ బెల్టును ఏర్పాటు చేసారు. మద్యం మత్తులో ఉన్న రాబిడ్ సన్ సీట్ పైనుంచి కిందకు పడినప్పుడు ఏర్పాటుచేసిన బెల్టు అతను మెడకు ఇరుక్కోవడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. మృతుడు అన్న విజయరామరాజు మరికొందరు సహాయంతో చికిత్స నిమిత్తం రాగోలు జెమ్స్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విజయరామరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవపంచనామా చేపట్టి అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు పోలీసులు అప్పగించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- పొందూరు



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

పొందూరు-జి.సిగడాం రైల్వేస్టేషన్ల మధ్య వాండ్రంగి రైల్వే వంతెన సమీపంలో రైలు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి(50) మృతి చెందినట్లు జిఆర్‌పి హెచ్‌సి చక్రధరరావు తెలిపారు. మృతుడు ఏదైనా రైలు నుంచి జారిపడి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. మృతుడు చామన చాయ రంగు కలిగి, కుడిచేయి పోలియోతో ఉన్నారు. మృతుడు ఒంటిపై నీలం, తెలుపు, ఆరెంజ్ రంగులతో నిలువు చారలు గల షర్టు, వంగపండు రంగు గల షార్టు, నాచు, ఆరెంజ్, తెలుపు రంగులు గల టవల్ ఉంది. అలాగే ఎడమ భుజం కింద పుట్టుమచ్చ ఉన్నట్లు తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 9491106219 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.



కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న హారికాప్రసాద్

కమిషనర్‌ను కలిసిన హారికాప్రసాద్

ప్రజాశక్తి- శ్రీకాకుళం

నగరపాలక సంస్థ కమిషనర్ తమీమ్ అన్సారియాను హారికా కన్‌స్ట్రక్షన్స్ అధినేత కె.ఎన్.ఎస్.వి ప్రసాద్ శనివారం ఆమె కార్యాలయ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలుసున్నారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఐఎఎస్ స్థాయి అధికారి తమ నగర కార్పొరేషన్‌కు కమిషనర్‌గా రావడం ఆనందదాయకమన్నారు. కమిషనర్ అన్సారియా మాట్లాడుతూ నగరంలో మరింత మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ, పార్కింగ్ సౌకర్యాలు, ప్రజా మరుగుదొడ్లు, పట్టణ ప్రణాళిక విభాగం, మున్సిపల్ పార్కులు మెరుగుపరుస్తానని చెప్పారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సెక్రెటరీ వి. శ్రీనివాసరావు, ట్రెజరర్ జి.శ్రీనివాసరావు, సురేష్, రామ రవి, రమేష్ కుమార్, శశికాంత్‌ఉన్నారు.

అండగా ఉంటాం

ప్రజాశక్తి- పొందూరు

ఇటీవల రోడ్డుప్రమాదంలో తల్లిదండ్రులు మృతి చెందడంతో అనాధలైన కుమారులు చదువు, భవిష్యత్‌కు టిడిపి అండగా ఉంటుందని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ హామీ ఇచ్చారు. గత నెలలో విశాఖలో రోడ్డుప్రమాదంలో మృతిచెందిన మండలం మలకాం(జాడపేట) గ్రామానికి చెందిన దంపతులు కొండేటి శంకరరావు, ఝాన్సీ లక్ష్మి పిల్లలను జాడపేటలో శనివారం పరామర్శించారు. వైసిపి ప్రభుత్వంలో రోడ్లు సక్రమంగా లేకే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, దీంతో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయన్నారు. చిన్నారులు ఎంతవరకు చదువుకుంటే అంతవరకు ఎన్‌టిఆర్ చారిటబుల్ ట్రస్టు పాఠశాలలోగాని,నారాయణ పాఠశాలల్లోగాని ఉచితంగా చదివించే బాధ్యత తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు చిగులపల్లి రామ్మోహన్, గ్రామ సర్పంచ్ జాడ శ్రీనివాసరావు ఉన్నారు.



ప్రమాణం చేస్తున్న నూతన కార్యవర్గం

ఎపిటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

రణస్థలం: మండల ఎపిటిఎఫ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైందని మండల గౌరవ అధ్యక్షులు పున్నాన నరసింహులు నాయుడు తెలిపారు. ఎపిటిఎఫ్ అధ్యక్షులుగా సిహెచ్ కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్. భాస్కరరావు ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా బి. రమణమూర్తి, వై.శ్రీనివాసరావు, రౌతు రామకృష్ణ, కె.నూతన, గురాన ఆదినారాయణ, కార్యదర్శులుగా రెడ్డి శ్రీనివాసరావు, బి.రమణమూర్తి, బి.సూర్యనారాయణ, డి.రాఘవ నాయుడు, ఎస్ సరళ, డి.ఝాన్సీ ఎన్నికయ్యారు. కన్వీనర్‌గా గంప రమేష్, పి.రామచంద్రరావు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా ధవళ సరస్వతి, పేడాడ లక్ష్మణరావు, పైడి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించినట్టు ఆయన పేర్కొన్నారు.

ఎంపిడిఒలు బాధ్యతల స్వీకరణ

లావేరు : ఎంపిడిఒగా గొర్లె భాస్కరరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపిడిఒగా పనిచేసిన కుప్పిలి సురేష్ కుమార్‌కు విశాఖపట్నం జిల్లాకు బదిలీకాగా భాస్కరరావు విజయనగరం జిల్లా గరివిడి నుంచి బదిలీపై వచ్చారు. ఈయనకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

మెళియాపుట్టి: ఎంపిడిఒగా కె.ఎస్.కొండలరావు బాధ్యతలు స్వీకరించారు. ఈయన అనకాపల్లి జిల్లా రంభవల్లి మండలం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎంపిడిఒ చంద్రకుమారి విజయనగరం బదిలీపై వెళ్లారు.



సర్వే చేస్తున్న ఉపాధ్యాయులు

బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి

ప్రజాశక్తి- రణస్థలం

బడిఈడు పిల్లలు బడిలో ఉండాలని, పనిలో కాదని నగరప్పాలేం (ఆర్) పాఠశాల హెచ్ఎం పాండవ అనంత లక్ష్మి అన్నారు. శనివారం గ్రామ పరిధిలో బడిబయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగులు, బూట్లు, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. అలాగే లక్షలు ఖర్చు పెట్టి ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించుకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. కొంతమంది తల్లి దండ్రులు పిల్లలను పనిలో పెడుతున్నారని, ఎవరైనా పిల్లలను దుకాణాల్లో, పొలం పనిలో, ఫ్యాక్టరీలో, హోటళ్లలో నియమించుకుంటే బాల కార్మిక నిషేధచట్టం 1986 ప్రకారం శిక్షింపబడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలం జాడుపల్లి, బాణాపురం, గుమడ గ్రామాల్లో రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ శనివారం పర్యటించారు. జాడుపల్లి సర్పంచ్ జనపరెడ్డి గాయత్రి ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఆమెను పరామర్శించారు. బాణాపురం గ్రామ వార్డు మెంబర్ అగ్గాల లత, నిక్కల హిమగిరి, గుమడ గ్రామానికి చెందిన నిక్కల నాగేశ్వరరావు, గొర్లె ఉత్తర అనారోగ్యానికి గురవ్వడంతో కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. బాణాపురం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సవర ఆది నాయుడు, వైస్ ఎంపిపి ప్రతినిధి పాడి అప్పారావు, ఎంపిటిసిలు రవికుమార్, ఊర్వన రుషి, సర్పంచ్‌లు పెద్దింటి చంద్రరావు, గణేష్ ప్రధాన్, బోసి రామారావు, సవర రంగారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మధుకర్

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

రానున్న ఎన్నికల్లో ఎచ్చెర్ల నియోజకవర్గంలో బిజెపి గెలుపే లక్ష్యంగా బూత్ కన్వీనర్లు, శక్తి కేంద్రాల ప్రతినిధులు పని చేయాలని బిజెపి రాష్ట్ర సంఘటన కార్యదర్శి మధుకర్ అన్నారు. శనివారం మండలం నడుకుదిటిపాలెంలో బూత్ కన్వీనర్లు, శక్తి కేంద్రాల ఇన్‌ఛార్జిల సమావేశం బిజెపి విజయనగరం పార్లమెంటరీ అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం ఎన్ఇఆర్ మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న పథకాలనే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు చెబుతుందన్నారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గం కన్వీనర్ ఎన్. రజని, పైడి వేణుగోపాలం, రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, నాయకులు శంబర లక్ష్మి నరసింహ శర్మ, ఎస్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలం మండపల్లి గ్రామ పంచాయతీలో జగనన్న కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ పిట్ట శేఖరేఖ శనివారం భూమిపూజ నిర్వహించారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా రూ.5లక్షలతో ఈ పనులు చేపట్టారు. రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పిట్ట మామయ్య రెడ్డి, పాతిర్ల వెంకటేష్, ఆసీ పేరయ్య రెడ్డి, ధర్మాన వెంకటేష్, కురయ్య పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని ప్రజలే కాపాడుకోవాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

సిఎం జగన్మోహన్ రెడ్డి భారి నుంచి రాష్ట్రాన్ని ప్రజలే కాపాడుకోవాలని టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మొదలవలస రమేష్, రాష్ట్ర బిసిసెల్ కార్యదర్శి బోర గోవిందరావు అన్నారు. శనివారం పురపాలక సంఘ పరిధిలో మెట్టక్కివలసలో టిడిపి నాయకులతో కలిసి బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టిడిపి అధికారంలోకి రాగానే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగళ్ల మురళీధర్, రాడ విజయ్ కుమార్, షేక్ జిలాని పాల్గొన్నారు. అలాగే ఐదవ వార్డు అక్కివలస గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు తంగి గురయ్య ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బోర గోవిందరావు, షేక్ మాలిక్, రమణ, నాయకులు పాల్గొన్నారు.



ఆమదాలవలస : పోస్టర్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

పొందూరు: టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహనరావు, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణరావు అన్నారు. శనివారం పట్టణంలో, భగవానుదాసుపేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాలెపు శ్రీనివాసరావు, ప్రభాకరరావు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పోస్టర్ల కలకలం

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి కళింగ కోమట్ల సంఘ మాజీ అధ్యక్షునిగా, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడికి నమ్మిన బంటుగా ఉన్న లాడి శ్రీనివాసరావుపై శనివారం ఉదయం వెలువడిన పోస్టర్ స్థానికంగా ఆసక్తి రేపాయి. స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో క్రీడా స్టేడియం గదుల గోడలపై వెలువడిన ఈ పోస్టర్ల ముద్రణ వెనుక ఎవరు ఉన్నారని పలువురు ఆసక్తి వ్యక్తపరిచారు. లాడి శ్రీను బారి నుంచి మమ్ముల్ని కాపాడండి, మచ్చలేని కింజరాపు కుటుంబానికి అవినీతి మరకలు అంటించిన ద్రోహి లాడి శ్రీను అనే పోస్టర్లు అంటించారు. దీంతో పట్టణంలో చర్చాంశనీయంగా మారింది. కాగా టిడిపిలో శ్రీనివాస్‌కు గిట్టని ఒకవర్గం ఇటువంటి చర్యకు పాల్పడి ఉంటారనే వాదన వినిపించినప్పటికీ ఆ వర్గాలు దీనిని ఖండించాయి.



గోడపై అంటించిన పోస్టర్

కాగా శనివారం టెక్కలి మిల్లర్లు అసోసియేషన్ ప్రతినిధులతో టెక్కలి వైసిపి అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ సమావేశం ఏర్పాటు చేయనున్న క్రమంలో ఉదయానికే ఈ గోడపత్రికలు వెలువడడంలో ఆంతర్యం ఏమిటని పలువురు సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. కళింగ కోమట్ల సంఘ ప్రస్తుత అధ్యక్షులు వారణాశి గోవింద్, దువ్వాడ శ్రీనివాస్ అనుయాయునిగా ముద్రపడడం, ఎన్నికల ప్రచారాల ముందు ఇటువంటి పోస్టర్లు వెలువడడం స్థానికంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.

'జగన్ పాలనలో వ్యవస్థలు నాశనం'

పలాస: సిఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలో వ్యవస్థలు నాశనం చేశారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆరోపించారు. పలాస టిడిపి కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడుతూ రాష్ట్రానికి గంజాయిని తెచ్చాడని, దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండటం జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమన్నారు. ఇప్పటివరకూ అధికార నాయకులు చేసే గంజాయి స్మగ్లింగ్ ఇప్పుడు పోలీసులు కూడా ఆ అక్రమ వ్యాపారంలోకి రంగప్రవేశం చేసే పరిస్థితికి తీసుకువచ్చారన్నారు. 22 కిలోల గంజాయితో కాకినాడ ఎపిఎస్‌పి 3వ బెటాలియన్ హెడ్‌కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు చిక్కడం ఇంతకన్నా దౌర్భాగ్యం ఏముంటుందన్నారు. రాష్ట్రంలో 50,892 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీలుంటే 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడమే అన్నారు. ముఖ్యమంత్రి సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్ష వాయిదా వేసి విద్యార్థుల జీవితాలతో జగన్ రెడ్డి ఆడుకుంటున్నారని ఆరోపించారు.



విజేత జట్టు సభ్యులను సన్మానిస్తున్న ఎంపిపి

క్రీడాకారులకు సన్మానం

ప్రజాశక్తి- రణస్థలం

క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఎంపిపి పిన్నింటి రజని అన్నారు. ఆడుదాం ఆంధ్రా వాలీబాల్ క్రీడా పోటీల్లో జిల్లా స్థాయిలో శ్రీకాకుళం జట్టుతో తలపడి విన్నర్‌గా మండలంలోని కొవ్వాడ జట్టు నిలిచింది. శనివారం మండల కేంద్రంలో ఎంపిపి జట్టుసభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి చెందిన క్రీడాకారులు అన్ని క్రీడల్లో పాల్గొని రాష్ట్రస్థాయి, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి టొంపల సీతారాం, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయి కుమార్, వైస్ ఎంపిపిలు రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, ఎంపిడిఒ ఆర్.వి.రమణ, ఎంఇఒ ఎ.త్రినాథరావు పాల్గొన్నారు.

రహదారికి నిధులు మంజూరు

కొత్తూరు: నివగాం రోడ్డు నుంచి సిరుసువాడ గ్రామానికి వెళ్ళేవరకు రహదారికి మండల పరిషత్ నిధులు నుంచి రూ.35 లక్షలు మంజూరైనట్లు వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు తెలిపారు. రహదారి నిర్మాణం పనులను వైఎస్ ఎంపిపి శనివారం పరిశీలించారు. అయితే ఎట్టకేలకు నిధులు మంజూరు కావడంతో ఎబి రహదారి నుంచి కొత్త కొత్తూరు వరకు సిమెంటు రహదారి, కొత్త కొత్తూరు నుంచి సిరుసువాడ వరకు రహదారి మరమ్మతులు చేస్తామన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

మెళియాపుట్టి: మండలంలో బాణాపురం పంచాయతీ ఎకువ గుమ్మడలో రూ.10 లక్షల జెడ్‌పి నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను శనివారం రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ ప్రారంభించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు వంటివన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్దింటి చంద్రరావు, మండల వైస్ ఎంపిపి ఎస్. ఆదినాయుడు వైస్ ఎంపిపి ప్రతినిధి పాడి అప్పారావు, గణేష్ ప్రధాన్, ఎస్ గౌరీష్, తారక్ పాల్గొన్నారు.

అపరాలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి- ఆమదాలవలస

అపరాలు, నువ్వులు, వరి పంటల సాగు కోసం విలువైన యాజమాన్య పద్ధతులను పాటిస్తే పంట దిగుబడి పెరుగుతుందని వ్యవసాయ శాఖ ఎడిఎ బగ్గు రజిని అన్నారు. శనివారం మండలంలో రామచంద్రపురం రైతు భరోసా కేంద్రంలో రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సస్య రక్షణ కోసం వాడాల్సిన కలుపు, పురుగు మందుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు, కెవికె శాస్త్రవేత్త ఎస్. కిరణ్ కుమార్, ఎఇఒ డిఆర్‌సి ఐ.ప్రియాంక, ఎఇఒ రమణమూర్తి, సర్పంచ్ ప్రతినిధి చల్ల సింహాచలం, విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ అన్నెపు రోహిత్ కుమార్, బొడ్డేపల్లి రేణుక పాల్గొన్నారు.

నా భర్తను ఇరికించారు

ప్రజాశక్తి- ఆమదాలవలస



మాట్లాడుతున్న వెంకట పద్మ

కాశీబుగ్గ గూడ్స్ ట్యాక్స్ కమిషనర్ కార్యాలయంలో రెండు రోజుల కిందట జరిగిన ఎసిబి దాడుల్లో అసలు దోషులను తప్పించడానికి ఎసిటిఒగా ఉన్న జిఎస్‌టి అధికారి నూక కిషోర్ కుమార్‌ను పావుగా మార్చారని ఆయన భార్య నూక వెంకట పద్మ అన్నారు. శనివారం కనుగులవలస గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో జీడిపప్పు వ్యాపారి వద్ద నుంచి జిఎస్‌టి అధికారి నూక కిషోర్ కుమార్ రూ.లక్ష లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారని, ఆ మొత్తాన్ని వ్యాపారి నుంచి డిమాండ్ చేయడంగాని, తీసుకోవడంగాని కిషోర్ కుమార్ చేయలేదని ఆమె తెలిపారు. నిజాయితీ అధికారిగా మంచి పేరున్న కిషోర్ కుమార్‌ను బలవంతంగా ఇరికించారని ఆమె వాపోయారు. ఈ వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తే అసలు నిజాలు బయటపడతాయన్నారు. అధికారులు లోతుగా విచారించి నిజానిజాలు వెలికి తీయాలని ఆమె కోరారు.



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు

డిజిటల్ విద్యతో మెరుగైన బోధన

ప్రజాశక్తి- ఆమదాలవలస

డిజిటల్ విద్యతో మెరుగైన విద్యాబోధన విద్యార్థులకు చేకూరుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి కె. వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలో ప్రభుత్వ హైస్కూల్‌లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల సిములేషన్స్ డివిజనల్ లెవెల్ ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్రస్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ విజేతలుగా ఎంపికైన ఉన్నత పాఠశాల చింతాడ ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు గౌరీశ్వరరావుకు సత్కరించారు. అలాగే సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మండలానికి చెందిన ఉత్తమ జిల్లా అవార్డు గ్రహీత ఐఇఆర్‌టి ముత్యాలరావు, సిఆర్ఎంటి శ్రీనివాసరావులను సన్మానించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సిఎంఒ పేడాడ ప్రభాకరరావు, మండల విద్యాశాఖాధికారులు రాజేంద్రప్రసాద్, టింగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'వైసిపి అన్ని రంగాల్లో విఫలం'

ప్రజాశక్తి- టెక్కలి

రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని, ప్రజారంజకంగా పాలన సాగించలేని వైసిపి విధానాలను, వ్యతిరేకతని గ్రామాల్లో చాటి చెప్పాలని మండల టిడిపి అధ్యక్షులు బగాది శేషగిరి కోరారు. మండలం లింగాలవలసలో శనివారం పంచాయితీ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాల ద్వారా గ్రామాల్లో ఇంటింటికీ వివరించాలని కోరారు. సమావేశంలో హనుమంతు రామకృష్ణ, చాపర గణపతి, మామిడి రాము, పోలాకి షణ్ముఖరావు, బగాది సునీల్, బొడ్డేపల్లి రామారావు పాల్గొన్నారు.

సామాజిక భవనానికి స్థలం కేటాయింపు

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

మండలం కొండములగాం పంచాయతీ ముక్కుపురం పరిధిలో అంబేద్కర్ సామాజిక భవన నిర్మాణానికి దళిత నాయకులు దువ్వాన అప్పలసూరి కృషితో ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ శాఖకు 15 సెంట్లు స్థలాన్ని మంజూరు చేసింది. అప్పలసూరి ఆధ్వర్యంలో సంఘ సభ్యులందరూ స్థానిక శాసనసభ సభ్యులు గొర్లె కిరణ్ కుమార్, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జెడ్‌పిటిసి టొంపల సీతారాం, తహశీల్దార్ సనపల కిరణ్ కుమార్‌లను కలిసి ధన్యవాదాలు తెలియజేసారు. కార్యక్రమంలో సింక అప్పారావు, నేతల కృష్ణ, దండాశి జాన్, యామల కృష్ణ, ప్రసాద్, లక్ష్మణ్, భూలోక, హరి పాల్గొన్నారు.